I.P. No. 900078
Office : 24754266, 24754566
23466172, 23466173
Fax : 040-24752966

# State Bank of India Staff Union Hyderabad Circle

H.Q. HYDERABAD
Regd. No. 1990
(AFFILIATED TO ALL INDIA STATE BANK OF INDIA STAFF FEDERATION)
Post Box No. 528, SBI Buildings, Bank Street, Koti, HYDERABAD - 500 095.

**CIRCULAR LETTER NO. 38**
**TO ALL UNITS / MEMBERS**

**Date :: 11.01.2022**

ప్రియమైన కామ్రేడ్స్,

## నూతన సంవత్సర శుభాకాంక్షలు - 2022

మనమంతా 2021 లో జరిగిన తీపి సంఘటలని నెమరువేసుకుంటూ, చేదు జ్ఞాపకాలను మరిచిపోతు కొత్త సంవత్సరంలోకి అడుగులు వేద్దాం...

2020 లో ప్రపంచానికి పరిచయమైన Covid-19 ప్రాణాంతక వైరస్, తగ్గింది అనుకునే సమయానికి మళ్లీ 2021 లో రెండవ వేవ్‌గా విరుచుకు పడింది...మొదటి వేవ్ కంటే కూడా ప్రాణ నష్టం ఎక్కువ జరిగింది.. ఈ క్రమంలో మన సోదర కామ్రేడ్స్, అలాగే ఆఫీసర్స్ కూడా అసువులు బాయడం తీరని ఆశనిపాతం..అయినా మొక్కవోని ధైర్యంతో మన కామ్రేడ్స్, కోవిడ్ వారియర్స్‌లా కస్టమర్ సేవలకి, తద్వారా బ్యాంక్ అభ్యున్నతికి నడుం కట్టడం ఎంతైనా శ్లాఘించ తగ్గ విషయం...

మన యూనియన్, సర్కిల్లో కానీ, అలాగే ఫెడరేషన్ కార్పొరేట్ ఆఫీస్‌లో కానీ నిరంతరం, సంప్రదింపులు జరుపుతూ ఉద్యోగులు వైరస్ బారిన పడకుండా కొన్ని ఉపశమనాలు తీసుకు రాగలిగింది..అలాంటి వాటిల్లో కొన్ని, ఎవరికైతే covid రిస్క్ ఎక్కువ ఉంటుందో వారికి ఇటీవలి కాలం వరకు exemption, covid తీవ్రంగా ఉన్న సమయంలో, స్టాఫ్ విడతల వారీగా పని చేసే విధానం లాంటివి...

అలాగే కోవిడ్ బారిన పడకుండా, మన సభ్యులందరికి వారికి అనువుగా ఉండేట్టు ప్రతి AO లోనూ వాక్సిన్ వేసే సదుపాయం కలిగించడంలో, యూనియన్ తీసుకున్న చొరవ మీకందరికీ విదితమే...కోవిడ్ బారిన పడ్డ మన మెంబెర్స్‌కి, వైద్య సదుపాయాల్లో కానీ సలహా సంప్రదింపుల్లో కానీ మన యూనియన్ నాయకులు అన్ని స్థాయిల్లోనూ తమ వంతు కృషిని గణనీయంగా పోషించారు..

ఈ సందర్భంగా covid బారిన పడి అసువులు బాసిన వారందరికీ, ప్రత్యేకించి మన బ్యాంక్ ఉద్యోగుల కందరికీ మన యూనియన్ తరపున ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతున్నాను..వారి కుటుంబ సభ్యులకు మన యూనియన్ ఎప్పుడూ అండగా ఉంటుందని తెలియచెయుచున్నాము.

2021 గురించి ప్రత్యేకంగా మరియు ఆనందంగా గుర్తు పెట్టుకోవాల్సిన విషయాలు చాలా ఉన్నాయి.. అందులో ముఖ్యంగా, November 2020 లో కుదిరిన చారిత్రాత్మక XI wage revision ఫలాల్ని మనం 2021 సంవత్సరం మొదటి నెలలోనే పొందాము.. acting allowance పెంపు మీద రావాల్సిన బకాయిలు కూడా ఈ సంవత్సరం పొందగలగడం మన యూనియన్ చేసిన నిరంతర ప్రయత్న ఫలితమే..

అలాగే ఎన్నో ఏళ్లుగా నిరంతరం అలుపెరగని పోరాటం చేసి మన బ్యాంక్‌లో కారుణ్య నియామకాల్ని (Compassionate Appointments) మనం సాధించుకో గలిగాము. ఈ కారుణ్య నియామకాలు 2020 సంవత్సరం లో covid కారణంగా మృతి చెందిన మన సభ్యుల కుటుంబాలకు కూడా వర్తించేటట్టు తీసుకు రావడంలో మన ఫెడరేషన్ చేసిన కృషి ఎంతైనా ప్రస్తుతనీయమే..

మహమ్మారి covid కాలం లో కూడా మన సభ్యుల సంక్షేమం కోసం మన శక్తివంతమైన యూనియన్, సర్కిల్ మేనేజ్‌మెంట్‌తో వివిధ సమస్యలను చర్చించి తదనుగుణంగా చాలా ముఖ్యమైన improvements ని పొందడం ద్వారా సభ్యుల సంక్షేమమే ఎల్లప్పుడూ

యూనియన్ ముఖ్య కార్యాచరణ అని నిరూపించుకోగలిగింది. Empanelled ఆసుపత్రులలో నగదు లేని (Cashless Treatment) చికిత్స సౌకర్యం, అలాగే empanelled హాస్పిటల్స్ సంఖ్యను పెంచడం, ముఖ్యంగా మెడికల్ బిల్స్ కి సంబంధించి reimbursement ఛార్జీలలో గణనీయ పెంపుదల మనము సాధించిన విజయాలుగా పేర్కొనవచ్చు..

మహమ్మారి పరిస్థితి ఉన్నప్పటికీ యాజమాన్యంతో నిరంతర చర్చలు జరిపి 252 ఇంటర్ సర్కిల్ బదిలీలు (ICT) సాధించడం ఈ సందర్భంలో ప్రత్యేకంగా పేర్కొనతగ్గ అంశం..అలాగే ప్రాముఖ్యత పరంగా female spouse category లో మొదటి విడత IMT బదిలీలను సాకారం చేయడం అన్నది మన యూనియన్ నిరంతరం చేసిన సంప్రదింపుల ఫలితమే.. మిగిలిన IMT బదిలీలని కూడా సాకారం చేసే దిశలో సంప్రదింపులని కొనసాగిస్తున్నాం.. మన యూనియన్ దాని సభ్యత్వం యొక్క సమస్యలు మరియు ఆందోళనలను పరిష్కరించడంలో ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుంది అన్నదానికి పై విషయాలన్నీ కూడా నిలువుటెత్తు నిదర్శనమే...

అపెక్స్ స్థాయిలో మన ఫెడరేషన్, కార్పొరేట్ మేనేజ్‌మెంట్‌తో నిరంతరం సంప్రదింపులు జరిపి శస్త్రచికిత్సలను మునుపటి 3 రకాల నుండి 5 రకాలుగా పునర్విభజన చేయడం, కళ్లద్దాల రీయింబర్స్‌మెంట్, 24 డిసెంబర్ 2021న మన ఫెడరేషన్ వివిధ కొత్త సెటిల్మెంట్ల మెమోరాండంపై సంతకాలు చేసింది, వాటిలో కొన్ని చీఫ్ అసోసియేట్‌లు మరియు స్పెషల్ అసోసియేట్‌ల కోసం బ్రీఫ్‌కేస్ / హ్యాండ్‌బ్యాగ్ కొనుగోలు కోసం సీలింగ్ పెంపు అలాగే క్యాష్-ఇన్-ఛార్జ్ / ATM / లాకర్-ఇన్-ఛార్జ్ / అవుట్‌బౌండ్ సేల్స్ ఫోర్స్ సభ్యులకి కూడా వర్తింపు.. వార్తాపత్రిక ఖర్చు రీయింబర్స్‌మెంట్ పెంపు, సబార్డినేట్ కేడర్ టు క్లరికల్ కేడర్ ప్రమోషన్‌కి సంబంధించి మెరిట్ ఛానల్ మరియు నార్మల్ ఛానల్ గా రెండు విభాగాలు, విమానాశ్రయ కార్యాలయాలు, MICR శాఖలు, CCPCలు, SWIFT కేంద్రాలలో పోస్ట్ చేయబడిన వర్క్‌మెన్ సిబ్బందికి, క్లిష్టమైన పనిగంటలకి అనుగుణంగా out of pocket amount పెంపుదల మొదలైనవి.

డిసెంబర్ 2021 ఆందోళన కార్యక్రమం ఒక అనూహ్య విజయం, ఇది ఈ పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణ చేపట్ట తగ్గ బ్యాంకింగ్ చట్ట మార్పుల (Banking Laws Amendment Bill) బిల్లును ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం అడుగు ముందుకు వేసింది. ప్రభుత్వ సంకల్పాన్ని, నిర్ణయాన్ని ఎదుర్కొనే క్రమంలో UFBU డిసెంబర్ నెలలో దేశవ్యాప్త ఆందోళనలు మరియు 2021 డిసెంబర్ 16 & 17 వ తేదీలలో సమ్మెకు పిలుపునిచ్చింది.. ఈ సమ్మెని అకుంఠిత సంకల్పంతో, మొక్కవోని ధైర్యంతో, ప్రభుత్వ నిర్ణయం సమాజానికి చేటని ప్రజలకి చెప్పడంలో కృతకృత్యమై, విజయవంతం చేసిన మన యూనియన్ సభ్యులందరికి విప్లవాభినందనాలు తెలుపుతున్నాను...దేశ వ్యాప్తంగా మన సమ్మె విజయవంతం అవడంతో ప్రభుత్వం ఆ బిల్లుని ఈ సమావేశాల్లో పెట్టడానికి వెనుకంజ వేసింది. ప్రభుత్వం ఏ సమయంలో ఆ బిల్లుని తేవడానికి ప్రయత్నించినా, మన సభ్యులు రెట్టించిన సామర్థ్యంతో ప్రతిఘటిస్తారనే పూర్తి నమ్మకం ఉంది...

ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా మనమంతా బ్యాంక్ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేద్దాం, అలాగే మన యూనియన్ సభ్యులుగా యూనియన్ పట్ల అకుంఠిత దీక్షతో, క్రమశిక్షణతో, సంఘటితంగా ముందుకు సాగుదాం, మన ముందు ఉన్న సవాళ్ళను జయప్రదంగా ఎదుర్కొందాం...

నూతన సంవత్సరాన్ని కొత్త ఆకాంక్షలు మరియు సమర్థవంతమైన, బలోపేతమైన ప్రయత్నాలతో ప్రారంభిద్దాము.

విప్లవాభినందనలతో....

**(R.SRIRAM)**
General Secretary

| |
|---|
| STATE BANK OF INDIA STAFF UNION HYDERABAD CIRCLE :::::::::::::::::::::: ZINDABAD |
| ALL INDIA STATE BANK OF INDIA FEDERATION :::::::::::::::::::::: ZINDABAD |
| NATIONAL CONFEDERATION OF BANK EMPLOYEES :::::::::::::::::::::: ZINDABAD |
| OUR SOLIDARITY :::::::::::::::::::::: ZINDABAD |
| OUR UNITY :::::::::::::::::::::: ZINDABAD |